**కథ**

# అమ్మ మనసు

**ఉదయం పది గంటలయింది.**

**బాదంచెట్ల ఆకుల సందుల్లోంచి, సూర్యకిరణాలు బంగారు తీగల్లా నేలకు జారుతున్నాయి. బట్టలు పిండుతోంది సుందరి. పెరటి గుమ్మాన్ని ఆనుకుని వున్న అరుగుమీద కూర్చుని ఆనపకాయ ముక్కలు తరుగుతోంది సత్యవతమ్మ. మూడు రోజుల క్రితమే బాబాయి కూతురి పెళ్లికని, ముంబయ్ నుంచి వచ్చిన శారద తల్లితోను, మరదలు సుందరితోను, జరిగిన పెళ్లి కబుర్లు మాట్లాడుతూ కూర్చున్నదల్లా లేచి మరదలు పిండిన బట్టలు ఆరవేయడం మొదలుపెట్టింది.**

పిల్లలకి ట్యూషన్ చెప్పడం పూర్తయినట్టుంది మానస ఎప్పుడొచ్చిందోగానీ, ''అత్తా! నువ్వు పని చేయడమేమిటి? ఇది నీ పుట్టిల్లు, నువ్వు చేయించుకోవాలిగానీ ఇక్కడ చేయకూడదు'' ఆరిందాలా అంటూ అత్త చేతిలో బట్టలు లాగేసుకుని, భుజాలు పట్టి స్టూలుమీద కూర్చోబెట్టింది శారదని.

''మీ మేనకోడలు నిజమే చెప్పింది వదినగారూ! అయినా మీరు పనిచేయడమేమిటి? మేమింతమంది వుండగా. మీరేమనుకున్నా అది మిమ్మల్నిక్కడ కాలుకింద పెట్టనీయదు. ఒక్కగానొక్క అత్త అనో ఏంటో, దానికి మీరంటే గంపెడభిమానమనుకోండి'' చెప్పింది సుందరి.

''నిజమేనే శారూ! నువ్వేమన్నా ఉత్త అత్తవా? ప్రయోజకుడైన కొడుకున్న గట్టి అత్తవి కూడానూ'' మనవరాలేమంటుందో అన్నట్టు మానస వంక చూస్తూ నవ్వుతూ అంది సత్యవతమ్మ.

బట్టలారవేస్తున్నదల్లా, మానస విసవిసా బామ్మ దగ్గరకొచ్చి ''బామ్మా! పుట్టని బిడ్డలకి పేర్లు పెట్టటమంటే ఇదే! నాకలాంటి స్వార్థమేం లేదు. ఐనా నా తాహతేంటో నాకు తెలుసు. నీ మనవరాలు నేల విడిచి సాము చెయ్యదు. ఇంకోసారిలా అన్నావంటే నీ కూతురితో మాట్లాడను'' అంటూ లోపలికెళ్లిపోయింది.

''చూశావా శారూ ఎంత రోషమో! అంతా నీ పోలికే. చిన్నప్పుడు నువ్వూ అంతే, ఒక్క మాటంటే, వూరుకునేదానివి కాదు. పోలికే కాదు, బుద్ధులూ నీవే!'' మురిపెంగా అంది సత్యవతమ్మ.

''అయినా అత్తయ్యగారూ! మీ పిచ్చిగానీ సిటీల్లో పుట్టి పెరిగిన పిల్లలు, ఈ పల్లెటూరి పిల్లల్నెందుకిష్టపడతారు చెప్పండి. సాధ్యాసాధ్యాలు ఆలోచించకుండా ఆశలు పెట్టుకోకూడదు'' చెప్పింది సుందరి.

''ఇప్పటి పిల్లల ఇష్టాలు, అభిరుచులు వేరమ్మా! ఇవి మీ పాతరోజులు కాదు పెద్దల ఇష్టానుసారమే పెళ్లిళ్లు జరగడానికి. మానస మీద నాకు అభిమానం లేకకాదు. నాకున్న అభిమానం నా కొడుక్కీ వుంటే, నాకూ సంతోషమే'' తల్లి భుజంమీద చేయి వేసి అనునయంగా అన్నది శారద.

''ఏమో శారూ! మీరెన్నన్నా అనండి పెద్దవాళ్లంగా మా ఆశలు, ఆలోచనలు మాకూ వుంటాయి మరి''


★ ★ ★

ఊరికి దక్షిణకొసనున్న ఆ పెద్ద మండువా పెంకుటిల్లు, చుట్టూరా వున్న చెట్లు, పూలమొక్కలతో ఉద్యానవనం మధ్యలో పర్ణశాలలా వుంటుంది. వేయి గడపలు మాత్రమే వున్న ఆ ఊరిలోని కొద్దిమంది భూస్వాముల్లోను పరమేశ్వరశాస్త్రి ఒకడు. ఉన్న ఊరినీ, కన్నవారినీ వదలి దూరం వెళ్లడం ఇష్టంలేని కొడుకు శీనయ్య అగ్రికల్చర్ బి.ఎస్సీ చదివి, స్వంతంగా వ్యవసాయం చూసుకుంటున్నాడు. ఒక్కగానొక్క తోడబుట్టిన చెల్లెలు శారదంటే పంచప్రాణాలతడికి. ఆ వూరిలో వున్న స్కూల్లో చదువు పూర్తికాగానే విద్యాసాగర్‌తో వివాహమై ముంబై కాపురానికేగిన చెల్లెలినీ, బావగారినీ ప్రతి సంక్రాంతికీ పిలుస్తాడు. శారద కూడా సంతోషంగా వచ్చి కన్నవారినీ పుట్టింటినీ చూసుకుని ఆ నాల్గురోజులూ ఆనందంగా గడుపుతుంది. కారణాంతరాలవల్ల, ఆమె రాకపోతే పండుగే రాలేదంటాడు శీనయ్య.

తెలతెలవారుతుండగా హరిదాసు హరినామస్మరణతో మేల్కొన్న శారద లలిత మధురంగా వినిపిస్తున్న వీణారావానికి పరవశమై, పడమటి గదివేపు నడిచింది. ఆ వేళకే స్నానం చేసి, విరిసిన మల్లెలా వున్న మేనకోడలు మానస, చిన్ననాటి తన వీణమీద మలయమారుతాన్ని మధురంగా ఆలపిస్తూ, అత్తని చూసి తలెత్తి చిరునవ్వుతో ఆహ్వానించింది. ఆనాడు తన చేతుల్లో ఒదిగి రవళించిన తన రాగవిపంచి, ఈరోజు తన మేనకోడలి చేతిలో నవ్యరాగాలు పలుకుతోంటే ఆనందంగా, అబ్బురంగా వుంది శారదకు. ఎప్పుడొచ్చిందో తన వెనుకే నిలబడిన తల్లి సత్యవతి- ''నీ మేనకోడలికీ, నీలాగానే ఈ వీణంటే ప్రాణమే శారూ! రోజూ ప్రొద్దుటే ఓ గంట పాటు వీణసాధన చేసిగానీ ఏ పనీ ముట్టదు. ప్రైవేటుగా చదివి బి.ఏ. ప్యాసైంది, పదిమంది పిల్లలకి సంగీతం నేర్పుతుంది. నీలాగానే ఖాళీగా వుండటం దానికిష్టంవుండదు. ఈ ఇంట ఈ వీణారవం నీతోనే ఆగిపోకుండా, మనవరాలి ద్వారా మళ్ళీ వింటున్నామని మీ నాన్న మురిసిపోతుంటారు శారూ!'' చెప్పుకుపోతోంది శారదతో.

★ ★ ★

కొడుకు ప్రదీప్ సి.ఎ. చేసి ఓ మల్టీనేషనల్ కంపెనీలో మంచి జాబ్‌లో స్థిరపడ్డాడు. లోకల్‌గా వున్న రెండో ఆడపడుచు, స్టేట్స్‌లో వున్న పెద్ద ఆడపడుచులిద్దరి దగ్గరా ప్రదీప్‌కి ఈడైన ఆడపిల్లలుండటంతో, ఇద్దరికీ ప్రదీప్‌ని అల్లుడిగా చేసుకోవాలనే ఆశవుంది. కాని శారదకి మాత్రం తన మేనకోడలు మానస అంటే ఇష్టం, అభిమానమూను. తన కూతురైన రజనిలో ఎలాంటి సుగుణాలుండాలని తానాసించిందో, ఎలా పెరగాలని కోరుకుందో అందులో ఒక్క సుగుణమూ ఆమెలో లేకపోగా, అవన్నీ మానసలో వుండటం అందుకు ఒక కారణం కావచ్చు. పచ్చని తన రంగు కాని, తన పోలిక కానీ తన కూతురికి రాలేదని బాధపడక, 'ఆడపిల్లకి తండ్రి పోలిక అదృష్టం' అని తన మనసుకి సర్దిచెప్పుకుని, తృప్తిపడే ఆమె తల్లి హృదయం, కనీసం తన అభిరుచులైనా రానందుకు బాధపడుతుంది. అసలు దేనిమీద శ్రద్ధ చూపించని కూతుర్ని ఎలా పెంచాలో, ఎలా అర్థం చేసుకోవాలో తెలియక తికమకపడుతుంది శారద. చదువుమీద శ్రద్ధ, అంతంత మాత్రమే రజనికి. చిన్నప్పటినుండి హెల్దీగా కనబడే రజని, ఖాళీ దొరికినపుడల్లా, ఏదో ఒకటి తింటూ టి.వి. చూస్తూ కూర్చునే అలవాటు వల్ల ఇంకా లావుగా తయారైంది. ఎప్పుడూ యాక్టివ్‌గా వుండే శారదకి కూతురిలోని ఆ లేజీనెస్‌నెలా పోగొట్టాలో అర్థం కాదు. భార్య తాపత్రయాన్నీ, ఆమె బాధనీ అర్థం చేసుకున్న విద్యాసాగర్ ''చూడు శారదా! పిల్లలకి మనం జన్మనిచ్చినంత మాత్రాన వాళ్ళకన్నీ మన బుద్ధులూ, పద్ధతులే వస్తాయనేం లేదు. కొందరు జీవితం పట్ల ఒక నిర్దిష్టమైన అవగాహన కల్గి వుండి, ఆ ప్రకారమే వాళ్ళు తమ జీవన సరళిని ప్లాన్ చేసుకుంటారు. కొందరు జీవితం పట్ల ఎటువంటి అవగాహన, నిర్దిష్టమైన లక్ష్యం లేక కాలానుగుణంగా జీవి



ఇవ్వనూ లేదు. సడెన్‌గా వాళ్ళ టాపిక్ ఫిగర్ కాన్షస్‌నె స్‌మీదకి మారింది. రజని మానస వైపు తిరిగి ''పల్లె టూర్లో పిడకలు చేసుకునే వాళ్ళక్కూడా ఈమధ్య ఫిగర్ కాన్షస్‌నెస్ ఎక్కువైంది కీర్తీ! మా కజిన్ మానసని చూడండి! ఆవిడ ముందు మనమెందుకు పనికొస్తాం!'' తెల్లగా, స్లిమ్‌గా, అందంగా వున్న మానసని ఈర్ష్యగా చూస్తూ అంది. ఎర్రగా, కందిపోయిన ముఖంతో మానస బయటికొస్తుంటే అప్పుడే కాఫీలు తీసుకుని ఆ గదిలోకి రాబోయిన శారద, ఈ మాటలు విని మ్లానమైన మనసుతో ''రజనీ, ఈర్ష్య, అసూయలు మన అల్పగుణాన్ని చాటుతాయి. అవతలి మనిషిని మన మాటలతో కష్టపెట్టాలనుకోవడం, మన ఈర్ష్యాసూయాలను చాటుకోవడమే. అవతలి మనిషిని హర్ట్ చెయ్యకుండా మాట్లాడ్డం నేర్చుకోండి'' అంటూ మందలించింది. ఆమె

తాన్ని

గడిపేస్తూ వుంటారు. దేన్నీ సాధించాలనే పట్టుదల, తాపత్రయం లేని సాధారణ వ్యక్తులు వీళ్ళు. ఈ రెండో కోవలేకే వస్తుంది మన రజని కూడా. కనుక దానిమీద ఏవేవో ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకుని, బాధపడటం అనవసరం. అది పి.జి. కంప్లీట్ చేయకుండానే పెళ్ళి చేసేయాలని నిశ్చయించుకున్నాను. రమణి బావగారి కొడుకు, రజనిని చేసుకోవటానికి ఇష్టపడ్డాడుట. వాళ్ళు మెచ్చింది ఒక్క మనమ్మాయినే కాదని, మనం ఇవ్వబోయే కట్న కానుకలను కూడా అని నాకు తెల్సు'' ఒక్కగానొక్క కూతురిని

తన

ఆశయాలకనుగుణంగా పెంచలేకపోయానే అని బాధపడిన శారదకి, భర్త మాటలు కొంత వూరట కల్గించాయి.

రజని పెళ్ళి రెండు రోజుల్లోకొచ్చింది. రజని గదిలో ఆమె ఫ్రెండ్స్, కజిన్స్ అందరూ గోలగా మాట్లాడుకుంటూంటే మానస కామ్‌గా వింటూ కూర్చుంది. ఆమెకి వాళ్ళు పెద్దగా ఇంపార్టెన్స్

**ఎస్.విజయలక్ష్మి ప్రసాద్**

మాటలకు వాళ్ళందరూ ముఖాలు గంటు పెట్టుకోగా 'తన పెంపకంలో ఏ లోపం వల్ల రజనీ ఇలా తయారైంది?' అనుకుంటూ, మానసని వూరడించాలని ఇవతలికి వచ్చింది శారద. సిటీ కల్చర్‌కి అలవాటుపడిన భర్తవైపు బంధువులే కాక, తన కడుపున పుట్టిన తన పిల్లలు కూడా తన వాళ్ళను పల్లెటూరి బైతుల్లా ట్రీట్ చేయడం బాధ కల్గించింది. కానీ ఏ కృత్రిమ అలంకారాలు, మెరుగులు లేకపోయినా సింప్లిసిటీలో కూడా తొణికిసలాడుతున్న మానస అందాన్ని, చురుకుదనాన్ని భర్తవైపు బంధువుల్లో

కొందరు మెచ్చుకుంటుంటే సంతోషంగా, గర్వంగా ఫీలైంది శారద. మగపెళ్ళివారు ఆశించిన దానికన్నా ఆర్భాటంగా, గొప్పగా కూతురి పెళ్ళి చేశాడు విద్యా సాగర్.


బాల్కనీలో మొక్కలకి నీళ్ళుపోస్తున్న శారదకి, హాల్లోంచి మేఘన నవ్వులు, మాటలు విన్పిస్తోంటే, అనుకుంది 'మేఘనకి బొత్తిగా సిగ్గూ, బిడియాల్లేవు. ఆమె తల్లికే లేనప్పుడిక ఈ పిల్లకెలా వుంటాయి?' ఫ్యాషన్ పేరిట మోడ్రన్ డ్రస్సుల్లో ఒంపుసొంపులారబోసే మేఘనంటే శారదకిష్టం వుండదు. ప్రక్క ఫ్లాట్‌లో వుండే సాగర్ కొలీగ్ పరేష్ మీనన్ కూతురు మేఘన. ఆమె, రజనీ క్లాస్ మేట్స్ కాగా, ప్రదీప్‌తో కూడా బాగా క్లోజ్‌గా మూవ్ అవుతుంది మేఘన. ఆమె తల్లిదండ్రులే ఆ చనువుని ఆమోదిస్తున్నారన్న విషయం శారదకీ ఆమె భర్తకీ తెలియంది కాదు. శారదలోనికి వచ్చేసరికి ప్రదీప్ కంప్యూటర్‌లో ఏదో వర్క్ చేసుకుంటుంటే, టేబిలికి మోచేతులాన్చి నుల్చొని, పెద్దగా నవ్వుతూ అతడితో మాట్లాడుతోంది మేఘన. లోనెక్ టాప్ లోంచి, ఆమె ఎదమీది ఎత్తొంపుల చీలిక స్పష్టంగా కన్పిస్తోంది.

రాత్రి పదిగంటలకల్లా పడక చేరి, హిందీ పాత పాటల ఛాయాగీత్ ప్రోగ్రాంని రేడియాలోంచి వింటూ ఎంజాయ్ చెయ్యటం శారదకీ, సాగర్‌కీ ఇష్టమైన అలవాటు.

''శారూ! మా బావ ఇ మెయిల్ ఇచ్చాడు మధ్యాహ్నం. వాళ్ళ డాలీని, మన ప్రదీప్‌కి చేసుకోమని. ఎవరో పరాయివాడికి ఆయన బిజినెస్సీ, ఆ డాలర్ల సంపదనీ కట్టబెట్టేకన్నా, వాళ్ళ ఒక్కగానొక్క కూతుర్నీ, ఆ ఆస్తినీ మేనల్లుడికే ఇవ్వాలని మా చెల్లెలి ఆశ, ఆలోచన.''

''అలా అని, మన ఒక్కగానొక్క కొడుకుని ఇల్లరికం ఇచ్చేస్తామా? నాకైతే సుతరామూ ఇష్టంలేదు'' చెప్పింది శారద స్థిరంగా.

''నాకు మాత్రం ఇష్టమా శారూ! వాడికిష్టమైతేనే. మన ఇష్టాఇష్టాలకు, పర్సనల్ ఆబ్లిగేషన్స్‌కి, పెళ్ళి విషయంలో పిల్లల్ని పావుల్ని చెయ్యకూడదన్నది నా అభిప్రాయం. కాని మా సిస్టర్స్ ఇద్దరికీ ప్రదీప్‌ని అల్లుడిని చేసుకోవాలనే వుంది. మరి వీడి మనసెవరిమీదుందో? అది సరే, ముందీ అత్తగారికెలాంటి కోడలు రావాలని వుందో! ఆ కొడుకూ, ఈ తల్లీ ఇద్దరూ ఒక్కలాంటి వాళ్ళే. ఒక పట్టాన, పైకి తేలరు. మీ మనసుల్లో ఏం వుందో మీకే తెలియాలి. అదేదో త్వరగా బయటపెడితే నేను ఒడ్డున పడతాను'' శారద భుజం మీద చేయి వేసి అన్నాడు సాగర్. ఆమె మనసులో ఒక మలయమారుతంలా, ఒక సుమధుర పరిమళ వీచికలా, మేనకోడలు మానస మెదిలింది.



''మదర్ సీరియస్. స్టార్ట్ ఇమ్మీడియట్‌లీ. - శీనయ్య''

చేతిలో టెలిగ్రాం పట్టుకుని, అలాగే స్థబ్దంగా కూచుండిపోయింది శారద. కన్నవాళ్ళు కలకాలం వెంటరారన్న నిజం తెల్సినా, వారి ఎడబాటుని ఎవరూ భరించలేరు. జన్మనిచ్చిన వాళ్ళు ఎన్నేళ్ళు బ్రతికినా, ఇంకా వుండాలని, తమ కష్టసుఖాలలో పాలుపంచుకోవాలనే ఆశిస్తారు. 'అమ్మ సమక్షంలోనే మానసా, ప్రదీప్‌లకు కూడా పెళ్ళిళ్ళు జరగాలి. ఆ ముద్దుమురిపాలు అమ్మ చూడాలి. కానీ కనీసం నేను వెళ్ళేవరకైనా, అమ్మ బొందిలో ప్రాణం వుంటుందా? అమ్మని ఆఖరుసారిగా ప్రాణాలతో చూస్తానా?' ఈ ఆలోచనలతో శారద హృదయం తల్లడిల్లిపోతోంది.

★ ★ ★

బస్సు దిగేసరికి శీనయ్య ఎద్దులబండితో వచ్చి వున్నాడు. చెల్లెలిని, మేనల్లుడిని తీసికెళ్ళటానికి. అటూ, ఇటూ వున్న పచ్చని పంట పొలాల మధ్యనున్న బాటలోంచి, కుదుపులతో సాగుతోంది నత్తనడకలా బండి, నక్షత్రాల మసక వెలుగులో ఎద్దులమెడలోని గంటల సవ్వడికి, పొలాల్లోని కీచురాళ్ళ రొద శృతికలుపుతోంది. ఆ నీరవనిశీధిలో, వూహ తెల్సాక చేస్తున్న, ఈ ప్రయాణమొక వింత అనుభూతి ప్రదీప్‌కి. తాతగారి వూరంటే చాలు. ''బాబోయ్! ఆ పల్లెకి మేం రాలేము ఆ హారిబుల్ జర్నీ. మావల్ల కాదు'' అంటూ ఎవాయిడ్ చేసేవారు రజనీ, ప్రదీప్‌లు. ఇప్పుడు ఇన్నేళ్ళకి, అమ్మమ్మని చూస్తానంటూ, తనంత తానుగా కొడుకు కూడా బయల్దేరటం, శారదకి బాధలో ఒక వూరడింపు. ఇంటికి చేరగానే, ప్రయాణపు బడలికంతా మర్చిపోయేలా, వేడినీళ్ళు తొరిపింది మానస. వేడిగా వంటచేసి, ఆప్యాయంగా వడ్డించింది. సుందరి అత్తగారికి సేవచేస్తూ, హాస్పిటల్‌లో వుండిపోగా అంత ఇంటినీ, అన్ని బాధ్యతలను మానస ఒక్కత్తే నిర్వహించుకోవటం శారదకి ముచ్చట గొల్పుతోంది. రజనీ వాళ్ళలో ఈ ఓర్పు, నేర్పు మచ్చుకైనా లేవు అనుకుంది శారద. రాత్రి తొమ్మిది గంటలవుతోంటే పడమటివేపు పెరట్లో..బొండుమల్లె పందిరికింద మంచం వాల్చి, పక్క వేసింది మానస, అత్తకోరకు.

విశ్రాంతిగా నడుంవాల్చి ''ఇది నాకిష్టమైన చోటని, నీకెలా తెల్సు మనసా?'' కాళ్ళ దగ్గర కూర్చున్న మేనకోడలిని అడిగింది శారద.

''నవ్వూ, నేను పుట్టిందీచోటే కదత్తా! నీ అభిరుచులు, రుచులు, అలవాట్లు అన్నింటి గురించి,

## మహిమా హడావిడి

ఈమధ్యకాలంలో సినిమాల్లో పెళ్ళిళ్ళు జరుగుతున్నట్టుగా నిజజీవితంలో కూడా తారల పెళ్ళిళ్ళ హడావిడి ఎక్కువైపోయింది. మొన్నటికి మొన్న సోనాలీబెంద్రే గోల్డీబెహల్‌ని పెళ్ళాడింది. రింకీఖన్నా త్వరలో పెళ్లికూతురు కాబోతోంది. వీరి జాబితాలో మహిమాచౌదరి చేరబోతోంది. జనవరి తర్వాత ఆమె పెళ్లి చేసుకుంటున్నట్టు సన్నిహితవర్గాలు తెలిపాయి. అందుకేనేమో ఛాన్స్‌లు వచ్చినా సైన్ చేయడం లేదు. ఇప్పటికే ఒప్పుకున్న వివిధ సినిమా ప్రాజెక్టుల్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసుకోవాలని ప్లాన్ చేసుకుంటోంది. డినోమోరియాతో కలిసి నటిస్తున్న పాంచ్ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. ఛాన్స్‌లు వస్తున్నాయంటూనే పెళ్లి ప్రయత్నాల్లో పడిన మహిమా అంతరంగం ఎవ్వరికీ అంతుబట్టడం లేదు.

బొమ్మ చెబుతూనే వుంటుంది రోజుకోసారైనా'' చెప్పింది మానస.

మానస చేతిమీద శారద చేయి వేసి నిమిరింది ప్రేమగా.

''ఆమెకి వచ్చింది సివియర్‌స్ట్రోక్. కానీ గండం గడిచినట్లే ఆవిడకి ఎటువంటి వుద్రేకాలు, డిసప్పాయింట్‌మెంట్స్ కల్గించే విషయాలు చెప్పకూడదు. ఇంకా టూత్రీ డేస్ అబ్జర్వేషన్‌లో వుంచి, వార్డుకి మారుస్తాను'' ఐ.సి.యు. బయట ఆందోళనగా చూస్తున్న శీనయ్య, శారద, ప్రదీప్‌ల నుద్దేశించి చెప్పి, పెద్ద పెద్ద అడుగులు వేస్తూ వెళ్ళిపోయాడు కార్డియాలజిస్ట్.

శారద లోపలికి వెళ్ళి, తల్లికెదురుగా బెడ్‌నానుకుని నిలబడి, ఆమె చేతిమీద తన చేయివేసి, ఆమె ముఖంలోకే చూస్తోంది. ''తనకి జన్మనిచ్చిన తల్లి, మృత్యువుతో పోరాడి గెల్చివచ్చింది'' ఆమె కళ్ళలో పల్చని నీటి తెర. ''శారూ! బాధపడుతున్నావా! మీ అందరికోసమే మళ్ళీ బ్రతికానే. ఈ జన్మలో చివరిగా మిగిలివున్న ఈ ఒక్క కోరికా తీరితే, నాకింకేమైనా ఫర్వాలేదు. మానసని నీ కోడలిగా చేసుకో. దాని కడుపున పుట్టి, మళ్ళీ మీ అందరిలోనూ వుంటాను'' సత్యవతమ్మ కళ్ళలో ఆశ మినుకు మంటున్నది. వింటున్న శారద ఉలికి పడింది. 'భగవాన్! తల్లి కోరికలో అసమంజసమేమీ లేకపోయినా, అందులోని సాధ్యాసాధ్యాలు ఆమెకి అర్థం కావు. సిటీలో పుట్టి, పెరిగి, ఆ కల్చర్‌కలవాటు పడిన దీపూ, మానసనిష్టపడతాడా? కన్న కొడుకైనా, వాడినెప్పుడూ ఏ విషయంలోనూ శాసించి ఎరుగుని నేను, వాడి జీవితానికి సంబంధించిన ఈ విషయంలో ఎలా ఆజ్ఞాపించగలను? మానస నా కోడలవాలనే ఆశ నాకుండగానే సరిపోతుందా? ఈ ఆలోచనలతో సతమతమవుతున్న శారద మౌనం, సత్యవతమ్మలో అనుమానం రేపుతోంటే, ఆ అనుమానం ఆందోళనగా మారి, తిరిగి ఆయాస పడసాగింది. ''ఆమె ఏమాత్రం ఆందోళనకి గురైనా, ప్రాణాలకే ప్రమాదం'' అన్న డాక్టర్ మాట గుర్తొచ్చి, శారద కంగారుగా నర్స్‌ని పిలిస్తే, ఆమె డాక్టర్‌ని పిలుస్తోంది. ఈలోగా సత్యవతమ్మ ''శా..రూ..నా కోరిక తీరదా..?'' అంటూ రొప్పుతుంటే, ''తల్లి బ్రతికితే చాలు. తర్వాతి సంగతి దేవుడికెరుక. ఈ ముసలి ప్రాణం. తన కోర్కె తీర్తుందన్న తృప్తితో పోయినా చాలు'' అనుకుంటూ, తల్లిచేయి పట్టుకుని, ''నీ కోర్కె తప్పక తీరుస్తానమ్మా. నా కొడుకు నామాట కాదనడు. నీ మనవరాలు నా కోడలవుతుంది''. కంఠం దుఃఖంతో పూడుకుపోతోంటే, తల్లితో చెప్పింది శారద. క్షణమాత్రంలో తల్లి కళ్ళలోని మెరుపుని చూసి అనుకుందామె. ''ఈ ఆశే దివ్యౌషధమై తన తల్లిని బ్రతికించాలి. డాక్టర్ రాగా ఇవతలికొస్తూ 'భగవంతుడా! నా తల్లికి నేనిచ్చిన మాటనీ, ఆమె ప్రాణాన్నీ నీవే నిలబెట్టు! ఈ జన్మకి నిన్నింకేమీ కోరను' అనుకుంది శారద.

రాత్రి భోజనాలప్పుడు శీనయ్య అన్నాడు. ''ఈ సంవత్సరం మానస పెళ్ళి చేద్దాం అన్నది శారూ అమ్మ! కానీ 'తానొకటి తలిస్తే, దైవం వేరొకటి తలుస్తుం' దన్నట్టు ఇంతలో ఇలా అయింది'' అర్థరాత్రి దాటుతున్నా, శారదకి నిద్రరావటం లేదు. ''మానసకేం తక్కువ. సుగుణాల రాశి. అపరంజి బొమ్మ. సంగీత సరస్వతి. ఏ ఇల్లు మెట్టినా, వారిని తన సౌజన్యంతో సంతృప్తులను చేస్తుంది. అన్నయ్యకి అల్లుడి ద్వారా, కొత్తబంధాలు, బాధ్యతలు ఏర్పడతాయి. ఈ ముద్దుల చెల్లితో బాంధవ్యం మసక బారుతుంది. ఏ పరాయిపిల్లో, నా హృదయంలోకి రాలేకపోయినా నా ఇంటికి కోడలిగా వస్తుంది. నేనూ కొత్తగా ఏర్పడ్డ ఆ తాలూకు బంధాలు, బాధ్యతలతో కొట్టుకుంటాను. చిన్నప్పుడు నేను మారాం చేసిన తెల్ల కలువలకోసం, ఈత రాకపోయినా, చెరువులో దూకిన అన్న, నాకు పెళ్ళి జరిగి సాగర్‌తో బండి మీద సాగిపోతోంటే నా చేయి పట్టుకుని ఊరి పొలిమేర దాక, కళ్ళు తుడుచుకుంటూ, నడిచి వచ్చిన అన్న, నేను రావడం కుదరదంటే, పండుగే చేసుకోమని హఠం చేసిన అన్నతో, ఆ బాంధవ్యం ఇక మసకబారుతుంది. ఆ వూహాకే మనసంతా వికలమయింది. 'లేదు. అమ్మకోరిక తీరాలి. తీరుస్తుంది తను.' కళ్ళముందొక సుందర స్వప్నం కదుల్తోంది.

మానస, ప్రదీప్ మధుపర్కాలు ముడివేసుకుని నడిచి వస్తున్నారు.

నేను మెచ్చిన, మావూరి తెల్లకలువలాంటి మానస 'అన్నీ నా బుద్ధులే' అని అమ్మ మురుసుకునే మానస నా హృదయంలోకి, నా ఇంటిలోకి కోడలిగా నడిచి వస్తుంది.

ఈ గారాల చెల్లి రేపు శీనన్న వియ్యపురాలై, వాడి ముక్కుపట్టుకుని మర్యాదలు చేయించుకుంటుంది. ఇటు మనవరాలు, అటు మనవడు దంపతులై ఈ ఇంట నడయాతుంటే అమ్మా నాన్న కళ్ళల్లో కోటికాంతులతో బ్రహ్మానందభరితులవుతారు. ఈ వూహలు శారద మనసుని ఆనంద తరంగాల్లో ఈదులాడించాయి.

కానీ అంతలోనే ఎన్నో సందేహాలు సంశయాలు. ఆ మహానగరంలో పుట్టి, పెరిగిన దీపూకి ఈ పల్లెకలువ నచ్చుతుందా? వాడికక్కడెన్నో ప్రలోభాలు, ఆకర్షణలు. కుబేరుల వంటి స్టేట్స్‌లో వున్న అత్త కూతురు డాలీ ఓ ప్రక్క, లోకల్‌గా వున్న కీర్తి, ప్రియ, మోడ్రన్ స్టైల్‌తో మిలమిల మెరుస్తూ దీపూని వెన్నంటి తిరిగే మేఘన. ఇన్ని ప్రలోభాల మధ్య అమాయకంగా, నిరాడంబరంగా వుండే మానస దీపూని ఆకర్షించగలదా?

ఆ నిరాడంబరతనే ఇష్టపడే ఈ అమ్మ మనసుని నా వూపిరినీ, వెచ్చదనాన్నీ పంచుకు పుట్టిన నా దీపూ తెలుసుకోడా? పెళ్ళి విషయంలో తను



## ఈషా విసుర్లు

**సినిమా తారలు ఎప్పుడు ఎవరితో తిరిగినా వారి జీవితాలపై మీడియా దృష్టి నిలుపుతుంది. ఇలాంటి రూమర్లని కొంతమంది తారలు అస్సలు పట్టించుకోరు. 'ఆఫ్తాబ్‌తో తిరుగుతున్నావేంటి కథ?' అని అడిగితే మండిపడుతోంది ఈషా. 'మేమిద్దరం బెస్ట్ ఫ్రెండ్స్. ఇద్దరం కలిసి తిరగడంపై ఏవో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరి మధ్యా ఏ సంబంధం లేదు. ఇద్దరం కలిస్తే మాట్లాడుకునేది సినిమాల గురించే. మీరేం రాసినా నేనేం బాధపడను'అంటోంది ఈషా. ఈమె మాటల్లో ఈమధ్య ధైర్యం కన్పిస్తోందంటున్నారు.**

ఎలాంటి ఆబ్లిగేషన్స్‌కీ తావివ్వననీ, కాంప్రమైజ్ అవ ననీ, వాళ్ళ డాడీతో చెప్తుంటే తను విన్నది. తనిష్టప డిన అమ్మాయినే చేసుకుంటానని కూడా అన్నాడో సారి. ఈ ఆలోచనల్లో వుండగానే ఎప్పుడు తనను నిద్రాదేవి కరుణించిందో తెలియకనే నిద్రలోకి జారుకుందామె.

ఎన్నడూ వినని తొలికోడి కూతకి వులికిపడి లేచి, బయటికి వచ్చి చెట్ల మీద పక్షుల కిలకిలారావాలు వింటూ దూరంగా తూర్పుదిక్కున తాటి చెట్లపై బాలభానుడి ఆగమనాన్ని సూచిస్తూ పరచుకుం టున్న అరుణ కాంతులను చూస్తూ ఆసరికే శుభ్రంగా వూడ్చి, కళ్ళాపి జల్లి చేతిలో ముగ్గుగి న్నెతో నడిచి వస్తున్న మానసని చూసి, విష్ చేశాడు ప్రదీప్.

''అప్పుడే లేచావేం బావా! ఇంకొంచెంసేపు పడు కోలేకపోయావా?'' అన్న మానసతో, ''మా సిటీలో చూడలేని ప్రత్యూష సౌందర్యాన్ని చూడ మని, ఫ్యాక్టరీ సైరన్‌లా అరిచి మరీ లేపింది మీ కోడి! ఇంకెక్కడి నిద్ర మానసా?'' అతడి మాట లకు కిలకిలా నవ్వుతూ, వంగి ముగ్గువేస్తున్న వయ్యారమైన ఆ భంగిమనీ, క్రిందికి వారి ఆమెక డ్డుపడ్తున్న వాల్జెడనీ, కొత్తగా వింతగా చూడసా గాడు.

అలికిడికి తల తిప్పి చూసేసరికి, తాతగారు పరమే శ్వరశాస్త్రి, నుదుటిన విభూతి రేఖల మధ్య ఎర్రని కుంకుమతో, పీతాంబరధారియై, జపమాల తిప్పుతూ కూర్చుని వున్నారు.

చేయి తిరిగిన చిత్రకారుడిలా మానస తీర్చిన అందమైన రంగవల్లిని చూస్తుండగా తాతగారు పర మేశ్వరశాస్త్రి పఠిస్తున్న మంత్రోచ్చాటనకు తలతిప్పి వినసాగాడు ప్రదీప్.

ఆ మంత్రాలేమిటో అతడికి తెలియకపోయినా, ఆ వుచ్చారణలోని రిథమ్ ఆ ఉషోదయాన, మంద్రంగా వీస్తున్న గాలిలో ప్రతిధ్వనిస్తూ, ప్రదీ ప్‌లో ఒక పవిత్ర భావనని కల్గిస్తోంది.

స్టీలుగ్లాసునిండా కాఫీతో అక్కడికొచ్చిన మానస, ''బావా ఇది తాతగారు రోజూ పఠించే 'నారాయణోపనిషత్' నీకంతగా నచ్చిందా!

లీనమైపోయి వింటున్నావు. బహుశః నువ్వెప్పుడూ, వినివుండవు'' అతడి చేతిలో కాఫీగ్లాసుంచి చెప్పింది.

★ ★ ★

హాస్పిటల్ నుండి డిస్‌ఛార్జ్ అయి, బండి దిగిన సత్యవతమ్మను ప్రదీప్, మానస చెరొకవైపు భుజాలు పట్టు కుని, లోపలికి నడిపిస్తోంటే ఆమె మనసు ఆనందంతో పులకించిపో యింది.

ఆ తర్వాత రెండురోజులకే, బయల్దేరిన కూతు రితో ''శారూ! సాధ్యమైనంత తొందరలో, అల్లుడు గారిని సంప్రదించి ముహూర్తం నిర్ణయించండి'' అన్నది సత్యవతమ్మ.

★ ★ ★

''శారూ! ఈమధ్య అదోలా వుంటున్నావు. ఏదో పోగొట్టుకున్నట్టు, ఎప్పుడూ, ఏదో ఆలోచిస్తూ స్తబ్దంగా వుంటున్నావు. మీ అమ్మ రికవర్ అయింది కదా! లేక రజనీ మీద దిగులా, ఇదంతా? నీలో నువ్వే, మథన పడటం దేనికి? నాతో చెప్పవచ్చు కదా!'' భర్త అనునయానికి శారద కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

గొంతులో ఏదో అడ్డుపడినట్లు మాట పెగల లేదు. 'వాడి మనసులో ఏముందో తెల్సుకోకుండా, ఆవిడకి మాట ఎలా ఇచ్చావు?' అని అతడంటే? ఎప్పుడూ భర్తతో ఏ విషయంలోను పల్లెత్తుమాట పడని తన అభిమానం దెబ్బతినదూ!

తన వ్యక్తిత్వం ఈరోజు తను కోరే ఈ కోర్కెవల్ల నిందింపబడితే? ఈ ఆలోచనలతో ఆమె మనసు మూగవోయింది.

''దీపూ చెల్లి పెళ్ళయిపోయింది. నువ్వూ ఉద్యో గంలో స్థిరపడ్డావు. పిల్లలను ఒక ఇంటివాళ్ళని చేసేవ రకు తల్లిదండ్రుల బాధ్యత తీరినట్లుకాదు. స్టేట్స్‌లో వున్న డాలీ, ఇక్కడే వున్న కీర్తి, లేక మీనన్ అంకుల్ కూతురు మేఘన, నువ్వెవరిని ఎన్నుకున్నా మాకభ్యంతరం లేదు. వీళ్ళుకాక, నీవెవరినైనా ప్రేమించానన్నా మాకు ఓ.కె. కానీ నీ డెసిషన్ త్వరలో తెలియచేయి'' ఆఫీస్‌కి బయల్దేరబోతూ చెప్పాడు సాగర్.

''దీపూ! కన్నవాళ్ళుగా మాకు కొన్ని ఆశలు, అభి ప్రాయాలు వుండవచ్చు మీ పెళ్ళిళ్ళ విషయంలో ... కానీ వాటి కొరకు మీ ఆశలు చంపుకోమని అనం. డాక్టర్లు ఇక లాభం లేదని, పెదవి విరిచిన అమ్మమ్మ కూడా.

తాను బ్రతికింది మీ పెళ్ళి చూడ్డానికే అంటోంది'' అనుకోకుండా తన నోటి వెంట వెలు వడిన 'మీ పెళ్ళి' అనే మాటకు అతడెలా రియాక్ట్ వుతాడో అనుకుంటూ అతడి ముఖంలోకే చూస్తోంది శారద ఆతృతగా.

''మా పెళ్ళి అంటున్నావేమిటి మమ్మీ! నేనెవరిని చేసుకోవాలో ఇంకా డిసైడ్ చేసుకోలేదే! మా అందరి అవసరాలు మేం చెప్పకనే తెల్సుకుని తీర్చే నువ్వు నీ మనసులో ఏముందో చెప్పవు'' అన్నాడు ప్రదీప్.

''అమ్మమ్మకి నువ్వు, మానసా ఇద్దరూ సమా నమే దీపూ! మీ ఇద్దరి పెళ్ళిళ్ళూ చూడాలనే ఆవిడ కోరిక'' శారద మనసు వుద్వేగానికి లోనవుతోంది. కళ్ళలో నీళ్ళు కొడుకు చూడకూడదని రెప్పలు వాల్చేసింది.

'ఈ అమ్మ మనసు నీకింకా అర్థం కాలేదా దీపూ! నీవు మానసని పెళ్ళి చేసుకోవడం ద్వారా నీ తల్లి కోర్కె తీర్చడమే కాదు, నీ తల్లికి జన్మనిచ్చిన తల్లి కోర్కె కూడా తీర్చినవాడివవుతావు. నీ తల్లి వ్యాధ న్ని నిలబెట్టిన వాడిఅవుతావు' ఆలోచనల మధ్య కొట్టుమిట్టాడుతున్న శారద కళ్ళముందు చేతిలో వీణతో వున్న మానస ఫొటో!

ఆమె ఆశ్చర్యంతోను, ఆనందంతోను, కళ్ళెత్తి తన ముందు నవ్వుతూ చేతిలో మానస ఫొటోతో నిల్చున్న ప్రదీప్‌ని చూసి ఆనందంతో ''దీపూ!'' అన్నది.

తల్లి కళ్ళలోకి చూస్తూ అన్నాడు ప్రదీప్. ''అమ్మా! అడగనిది అమ్మైనా పెట్టదు అన్నారు కాని, అడగకుండా అమ్మ మనసు తెలుసుకోలేమనలే దుగా!

నువు చెప్పనంత మాత్రాన నీ మనసులో ఏముందో తెలుసుకోలేనామ్మా!''

ప్రేమగా అతడి తల మీద చేయి వేసి నిమరు తోంటే, రెండు ఆనందభాష్పాలు రాలి అతడి శిరస్సు మీద పడినాయి. ''కానీ.. దీపూ..''

''నీ సందేహం నాకు తెల్సమ్మా! నామీద ఎవరెన్ని ఆశలు పెట్టుకున్నా, నా మనసెవరికీ ఇవ్వలేదింతవ రకూ! నువ్వు ఇష్ట పడిన నీ మనసే కాదు, స్వచ్ఛ మైన ఆ పల్లె, అంతకన్నా స్వచ్ఛమైన నీ పుట్టిల్లు, నిర్మలమైన ఆ మనుషులు, వారి మనసులు, ఆప్యాయతానురా గాలు కూడా నా మనసుని దోచుకున్నా యమ్మా!

ఈ మాట నీ నోటి వెంటే వస్తుంద నుకున్నాను. నేను కాదంటానేమో అన్న సంశయంతో, నువ్వు పడ్తున్న ఆందోళన చూసి నీ మనసులోని ఆ మాటను నా నోటితోనే వెల్లడించాను'' శారద తలమీదనున్న పెనుభారం దిగి పోయినట్లు హాయిగా వూపిరి పీల్చు కుంది.

♣

